# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్
మంగళవారం 30 జూలై 2024 పేజీలు 8




హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ఐపీఎస్..




125 ఏళ్ళ చారిత్రక కట్టడం నాలాపై అక్రమ నిర్మాణం..

# ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకై..
# "హైడ్రా" టోల్ ఫ్రీ..
## వాట్సప్ చేయండి.. ప్రభుత్వ ఆస్తులు రక్షించండి..

అప్పుడు "టిజి-బిపాస్"..! ఇప్పుడు "హైడ్రా" కమిషన్..! చట్టాలు కఠినంగా సక్రమంగానే ఉంటున్నాయి కానీ..! చట్టంలోని లొసుగులే ప్రభుత్వ ఆస్తులకు ఎసరు పెడుతున్నాయి.. 2019 మున్సిపల్ చట్టాన్ని కూడా కఠినమైన నిబంధనలతో అమలు చేసిందే..! అక్రమ నిర్మాణాలపై ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే కూల్చివేయవచ్చనే సెక్షన్‌లు చట్టంలో పొందుపరచబడ్డాయి..! ఇక అధికారుల అవినీతికి చెక్ పెట్టినట్టే అన్నారు..! కానీ ఏమైంది..? టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ పక్కా పథకం ప్రకారం ప్రణాళిక రూపొందించారని ఆరోపణలు వచ్చాయి..! ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించడంతో..! "డూ ప్రాసెస్ ఆఫ్ లా" ప్రకారం నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది.. దీంతో అధికారుల ఆమ్యామ్యాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది.. చెరువుల్లో అక్రమ కట్టడాలు..! ప్రభుత్వ భూముల కబ్జాల్లోనూ..! నోటీసుల పేరుతో, చర్యలు తీసుకోకుండా..! కబ్జాదారులకు సహకరిస్తూ..! ప్రమాదకర అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు.. ఈ విషయాన్ని నిత్యం "పెన్ పవర్" దినపత్రికలో ప్రచురించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం.. అయినా అధికారుల ఉద్దేశంలోనే మార్పులు లేనప్పుడు..! చట్టాల్లో మార్పు తెస్తే వ్యవస్థ మారుతుందా..? అంటూ ఎద్దేవా చేసేవారు లేకపోలేదు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 29:

- హైడ్రా కమిషనర్ ఏ.వి రంగనాథ్ ఐపిఎస్ ప్రకటనతో కబ్జాదారులకు వణుకు..
- "టోల్ ఫ్రీ నెంబర్ 18005990099" నెంబర్.. "కంట్రోల్ రూం 04029560509, 040 29560596, 04029565758, 04029560953
- వాట్సప్ సమాచారం నేరుగా కమిషనర్‌కి పంపించే వివరించాలనుకుంటే ఫోన్. 7207923085..
- హైడ్రా అధికారిక మెయిల్ ఐడీ directorateofevdm@gmail.com మెయిల్ ఫిర్యాదు..
- ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్న కమిషనర్ ఏవి.రంగనాథ్..

-2లో



కుత్బుల్లాపూర్ సర్కిల్-25 పరిధి జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ నాలాపైనే ఈ అక్రమ కట్టడం..

- కబ్జాదారుల గుండెల్లో గుబులు.. హైడ్రా"ను నీరుగార్చే దిశగా పావులు..?
- నేతలతో భూ కబ్జాదారులు కుమ్మక్కై ఎత్తులు పై ఎత్తులు..
- సీఎం రేవంత్‌రెడ్డిని కలిసేందుకు కబ్జాదారుల విశ్వ ప్రయత్నం.. దరి చేరనివ్వని సీఎం..?
- కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల ద్వారా సీఎంను కలిసేందుకు ప్రణాళిక..?
- అప్పుడు "టిజి-బిపాస్"చట్టం కూడా మొదలు కఠినంగానే ఉండేది..
- కాలక్రమేణ జీహెచ్‌ఎంసి, మున్సిపల్ అధికారుల దోపిడీ చట్టంగా తయారైందని విమర్శలు..
- ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకై.. ప్రజల భాగస్వామ్యం అవసరమన్న "హైడ్రా" కమిషనర్..
- కబ్జాలు కనిపిస్తే వాట్సప్ చేయండి.. హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ఐపీఎస్ ప్రకటన..

# బెంగుళూరులో.. బోనాల పండుగ..
## కర్ణాటక తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల సందడి..



బెంగుళూరులో తెలంగాణ వాసుల బోనాల వేడుకలు..

- 2015 సం. నుండి బెంగుళూరులో తెలంగాణ సంస్కృతి ప్రారంభించిన "కెటిసిఏ"..
- బతుకమ్మ పండుగ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకురాలు రేవతి తెలిపారు..
- బెంగుళూరు నగరంలోని బానసవాడిలో ఓం శక్తి దేవాలయంలో వైభవంగా బోనాల జాతర..

-4 లో

# కాలుష్యం కోరల్లో..! గిరిజనులు..!
## దుండిగల్ చెత్త డంపింగ్ యార్డ్‌లో వ్యర్థ రసాయనాలు..

- దుండిగల్ తాండా-2 సమీపంలోని చెత్త డంపింగ్ ప్రదేశంలో తాజాగా వ్యర్థాల పారబోత..
- ఇప్పటికే గాగిల్లాపూర్, ఖాజీపల్లి పారిశ్రామిక వాడ కాలుష్యంతో సతమతం అవుతున్న గిరిజనులు..
- రాంకీ వేస్ట్ మేనేజ్మెంట్‌తో ఘాటైన వాసనలు, విష వాయువులతో గిరిజనుల సహజీవనం..
- గత మార్చి 11న ఇదే డంపింగ్ యార్డ్‌లో విచ్చలవిడిగా కెమికల్ వ్యర్థాలు..
- ఘాటైన వ్యర్థాలతో గాయ పడుతున్న మూగ జీవాలు అనారోగ్యం పాలవుతున్న తాండా వాసులు..
- తాండాను చుట్టుముట్టిన ప్రమాదకర కెమికల్ ఫ్యాక్టరీలు..
- కలుషితమవుతున్న భూగర్భజలాలు.. 'విష' వలయంలో దుండిగల్ తాండా వాసులు..
- తాండాకు చెందిన ఓ వ్యక్తే ఈ కెమికల్ వ్యర్థాల పారబోతలో ఉన్నట్లు ఆరోపిస్తున్నారు..

-3 లో



దుండిగల్ చెత్త డంపింగ్‌లో వ్యర్థ రసాయనాలు..

# ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకై.. "హైడ్రా" 'టోల్ ఫ్రీ..


పెన్ పవర్
ఫాక్స్ సాగర్ నాలా ఆక్రమణలో.. ఎవరి వాటా ఎంత..?


పెన్ పవర్
నేతల సిఫార్సులు.. చెరువులు, నాలాలు కనుమరుగు


పెన్ పవర్
నేతల సిఫార్సులు.. చెరువులు, నాలాలు కనుమరుగు..


పెన్ పవర్
ఫాక్స్ సాగర్ నాలా ఆక్రమణలో.. ఎవరి వాటా ఎంత..?


ఫాక్స్‌సాగర్ నాలాపైనే మరో అపార్ట్‌మెంట్.. జీహెచ్‌ఎంసి సౌజన్యంతో..



ఫాక్స్‌సాగర్ నాలా కబ్జాతో అపార్ట్‌మెంట్ కమాన్..

**- మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వ భూములు కబ్జాలు.. చెరువులు, కట్టుకాలువలు, చారిత్రక నాలాలు ఆక్రమణలకు చెక్ పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరికొత్త ఆలోచనతో "ఆపరేషన్ "హైడ్రా"ను రూపొందించారు..! ఆపరేషన్‌కి ఏ.వి.రంగనాథ్ ఐపీఎస్‌ను కమిషనర్‌గా నియమించారు.. ఇప్పుడు 'హైడ్రా' అంటేనే భూ కబ్జాదారులకు వణుకు పుడుతుంది.. రింగ్‌రోడ్డు వరకు చెరువులు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో అక్రమ కట్టడాలు, ప్రభుత్వ భూముల కబ్జాలు చేస్తే..! తక్షణమే "వాట్సప్ చేయండి" హైడ్రా టీమ్ రంగంలోకి దిగి చర్యలు ప్రారంభిస్తుంది అంటూ..! హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్("హైడ్రా") కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ఐపీఎస్ జారీచేసిన ప్రకటన ఇప్పుడు అక్రమార్కులకు గుబులు పుట్టిస్తోంది.. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకై ప్రతిఒక్కరూ సహకరించాలని..! వాట్సప్‌లో వివరాలను తెలియజేయాలని రంగనాథ్ ఐపీఎస్ ప్రకటన జారీ చేశారు.. సర్కారు ఆస్తుల పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు..

## అక్రమార్కుల్లో గుబులు..

సీఎం రేవంత్ రెడ్డి నియమించిన హైడ్రా రంగంలోకి దిగింది.. ప్రభుత్వ భూముల పరిరక్షణకై పక్కా ప్రణాళికతో చర్యలకు సిద్ధమైంది.. అక్రమార్కుల్లో గుబులు మొదలైందని తెలుస్తోంది.. హైదరాబాదు చుట్టూ ప్రభుత్వ భూములను గుర్తించి వివరాలు పక్కాగా నమోదు చేసేందుకు ప్రత్యేక అధికారులను నియమించింది.. ఈ ప్రత్యేక విభాగానికి ఐపీఎస్ అధికారి ఏ.వి.రంగనాథ్ కమిషనర్‌గా తెలంగాణ ప్రభుత్వం నియమించింది..

## టోల్ ఫ్రీ నెంబర్‌లు.. మెయిల్ అడ్రస్ అందుబాటులో..

సర్కారు భూములను కబ్జాచేస్తే తక్షణమే ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక టోల్ ఫ్రీ, కంట్రోల్ రూమ్ నెంబర్‌లను "హైడ్రా" అందుబాటులోకి తెచ్చింది.. కబ్జాలపై సమాచారాన్ని తెలియజేస్తే..! భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ విజిలెన్స్ కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు.. చెరువులు, నాలాలు, గొలుసుకట్టు కాలువల ఆక్రమణల వివరాలు తెలియజేసేందుకు "టోల్ ఫ్రీ నెంబర్ 18005990099".. "కంట్రోల్ రూమ్ 04029560509, 04029560596, 040 29565758, 04029560953 నెంబర్‌లకు సమాచారమివ్వాలని రంగనాథ్ కోరారు.. వివరాలను హైడ్రా అధికారిక మెయిల్ ఐడీకి directorateofevdm@gmail.com మెయిల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.. ఆక్రమణల సమాచారం నేరుగా కమిషనర్‌ను కలిసి వివరించాలనుకుంటే ముందుగా 7207923085 నెంబర్ కు మేసేజ్ పంపించాలని కోరారు..



అదే ఫాక్స్‌సాగర్ నాలా బఫర్ ఆక్రమించి కాంపౌండ్ వాల్.. అదే అపార్ట్‌మెంట్ కోసం..

కాలుష్య నియంత్రణా మండలి పర్యవేక్షణ లోపంతో కెమికల్ మాఫియాకు హద్దూ అదుపు లేకుండా పోతోంది.. మరోవైపు కెమికల్ వ్యర్థాల వ్యాపారం పిసిబి కనుసన్నల్లోనే జరుగుతుందని సర్వత్రా ఆరోపణలూ వస్తున్నాయి..రసాయన శుద్ధి కర్మాగారానికి తరలించాల్సిన వ్యర్థాలను..! ఎక్కడపడితే అక్కడ డంపింగ్ చేసి భూగర్భజలాలు కలుషితం చేస్తున్నారని స్థానిక తాండా వాసులు వాపోతున్నారు.. 2024 మార్చి 11న వ్యర్థాలు పారబోతపై మార్చి 12న 'పెన్ పవర్' దినపత్రికలో ప్రత్యేక కథనంగా వార్తను ప్రచురించగా..! కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నిఘా పెట్టారు.. మార్చి 14న మేడ్చల్ పియస్ పరిధిలో వ్యర్థాలు పారబోస్తుండగా..! ట్యాంకర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని సీజ్ చేసి కేసునమోదు చేశారు.. తాజాగా ఈనెల జూలై 10వ తేదీన ఔటర్ రింగ్‌రోడ్డు సమీపంలో మరోసారి కెమికల్ వ్యర్థాల ట్యాంకర్‌ను పట్టుకున్నారు.. అప్పుడు, ఇప్పుడు రెండు సార్లు పట్టుకున్న ట్యాంకర్ తాండాకు చెందిన వ్యక్తిదిగా గుర్తించడం గమనార్హం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 29:**

దుండిగల్ చెత్త డంపింగ్‌లో వ్యర్థ రసాయనాలు..



# కాలుష్యం కోరల్లో..! గిరిజనులు..!



కెమికల్ వ్యర్థాలు స్పష్టంగా చూడవచ్చు..

## దుండిగల్ చెత్త డంపింగ్ యార్డ్‌లో వ్యర్థ రసాయనాలు..

కెమికల్ వ్యర్థ రసాయనాలను శుద్ధి కర్మగారానికి తరలిస్తే లక్షల్లో ఖర్చు అవుతుందని.. కెమికల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇలా మాఫియాతో కుమ్మక్కై, అక్రమ డంపింగ్‌లకు పాల్పడుతూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు.. దుండిగల్ చెత్తడంపింగ్ యార్డ్ రాంకీ వేస్ట్ మేనేజ్మెంట్ సమీపంలోనే ఉండటం వలన..! కెమికల్ మాఫియా ఈ చోటును ఎంచుకున్నట్లు తెలుస్తోంది.. వ్యర్థ రసాయనాల పారబోతకు శాశ్వత పరిష్కారం చూపక పోతే..! తాండా వాసులు, మూగ జీవాలు క్యాన్సర్ కారక రోగాల బారిన పడే అవకాశం ఉందని తాండావాసులు భయాందోళన చెందుతున్నారు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు..




గత మార్చి 14న పిసిబి అధికారులకు పట్టుబడిన కెమికల్ ట్యాంకర్.. ఫైల్ ఫోటో..



ఈనెల 10న దుండిగల్ రింగ్‌రోడ్డు సమీపంలో పట్టుబడిన కెమికల్ ట్యాంకర్.. ఫైల్ ఫోటో..

- దుండిగల్ తాండా-2 సమీపంలోని చెత్త డంపింగ్ ప్రదేశంలో తాజాగా వ్యర్థాల పారబోత..
- ఇప్పటికే గాగిల్లాపూర్, ఖాజీపల్లి పారిశ్రామిక వాడ కాలుష్యంతో సతమతం అవుతున్న గిరిజనులు..
- రాంకీ వేస్ట్ మేనేజ్మెంట్‌తో ఘాటైన వాసనలు, విష వాయువులతో గిరిజనుల సహజీవనం..
- గత మార్చి 11న ఇదే డంపింగ్ యార్డ్‌లో విచ్చలవిడిగా కెమికల్ వ్యర్థాలు..
- ఘాటైన వ్యర్థాలతో గాయ పడుతున్న మూగ జీవాలు అనారోగ్యం పాలవుతున్న తాండా వాసులు..
- తాండాను చుట్టుముట్టిన ప్రమాదకర కెమికల్ ఫ్యాక్టరీలు..
- కలుషితమవుతున్న భూగర్భజలాలు.. 'విష' వలయంలో దుండిగల్ తాండా వాసులు..
- తాండాకు చెందిన ఓ వ్యక్తే ఈ కెమికల్ వ్యర్థాల పారబోతలో ఉన్నట్లు ఆరోపిస్తున్నారు..

మూలిగే నక్కపై.. తాటి కాయలు" పడ్డ చందంగా..! తయారైంది దుండిగల్ తాండా-2 వాసుల పరిస్థితి..! తరచూ కెమికల్ వ్యర్థాలు అక్రమంగా పారబోతతో కాలుష్య కోరల్లో జీవనం సాగిస్తున్నారు.. నియంత్రణా మండలి అధికారులు నిర్లక్ష్యం వహించడం.. తాండా వాసులకు ప్రాణ సంకటంగా మారింది.. మేడ్చల్ జిల్లా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డ్‌లోని తాండా-2 గిరిజనులపై ప్రభుత్వాలు కూడ నిర్లక్ష్యం వహిస్తున్నారు.. మున్సిపల్ చెత్త డంపింగ్ యార్డ్‌లో వేలాపాల లేకుండా కెమికల్ వ్యర్థాలను, గుట్టుగా చ డంపింగ్ చేయడంపై శాశ్వతంగా నియంత్రించలేక పోతున్నారు..చెత్త డంపింగ్ యార్డ్‌లో రాత్రి సమయాల్లోనే ..! కెమికల్ మాఫియా పారబోతకు పాల్పడుతున్నట్లు స్థానికులు గుర్తించారు.. వ్యర్థ రసాయనాలలో తిరిగిన పశువుల కాలు గిట్టలకు గాయాలై మృత్యువాత పడుతున్నట్లు స్థానికులు ఆరోపించారు..

### తాండాకు చెందిన వారిదేనా..! ఈ వ్యర్థాల డంపింగ్..

కెమికల్ వ్యర్థ రసాయనాల పారబోతలో.. తాండావాసుల్లోనే ఒకరుగా ఉన్న వ్యక్తులే ఈ కెమికల్ దందా చేస్తున్నట్లు మార్చి 14న, జూలై 10న, కాలుష్య నియంత్రణ అధికారులకు ప్రమాదకర వ్యర్థ రసాయనాల ట్యాంకర్‌తో ఉన్నపళంగా దొరికి పోయినది తెలిసిందే..! మార్చి 14న మేడ్చల్ మండలం జయదర్శిని టౌన్‌షిప్ లోపల ఉన్న వాగులో వ్యర్థాలను వదులుతుండగా పట్టుబడగా..! ఈనెల 10న దుండిగల్ ఔటర్ రింగ్‌రోడ్డు సమీపంలో మరో ట్యాంకర్‌ను ఉన్నపళంగా పట్టుకున్నారు.. సంబంధిత కెమికల్ ట్యాంకర్‌లు దుండిగల్ తాండా-2 వాసులకు చెందినవిగా గుర్తించారు.. మార్చి 14న పట్టుబడిన వాహనం "ఏపి 28 టిడి 7389" నెంబర్ గల ట్యాంకర్ కాగా..! ఈనెల 10న దుండిగల్ పోలీసులకు పట్టుబడిన ట్యాంకర్ నెం.. ఏపి 21 వై 5120 ట్యాంకర్..వాహనాలు సీజ్ చేసినప్పటికీ..! మరో కొత్తవాహనాలతో ఒక్కోరోజు ఒక్కో ప్రాంతంలో ఈ ప్రమాదకర వ్యర్థ రసాయనాలు డంపింగ్ చేస్తూ భూగర్భజలాలు కలుషితం కావడానికి కారణం అవుతున్నారని స్పష్టమవుతుంది..


పెన్ పవర్

మాధవ్ పత్తి.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 15:

పిసిబికి పట్టుబడిన..! కెమికల్ వ్యర్థాల ట్యాంకర్..!

కాలుష్య నియంత్రణ అధికారుల ప్రత్యేక నిఘా..

- మేడ్చల్ జయదర్శిని టౌన్‌షిప్ లోపల వాగులో డంపింగ్ చేస్తుండగా పట్టివేత..
- "పెన్ పవర్" దినపత్రికలో రసాయన వ్యర్థాల డంపింగ్‌పై వరుస కథనాలు..
- దుండిగల్ తాండాకు చెందిన "ఏపి 28 టిడి 7389" నెంబర్ గల ట్యాంకర్..
- సంబంధిత వ్యర్థాల సాంపిల్ సేకరించి ల్యాబ్‌కు తరలింపు..
- వ్యర్థాల ట్యాంకర్‌ను.. జీడిమెట్లలోని జేఈటీఎల్‌కు తరలింపు..
- కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్థానికుల డిమాండ్.."

మేడ్చల్ మండలంలో పట్టుబడిన దుండిగల్ తాండాకు చెందిన ట్యాంకర్..

epaperpenpower.in
16 Mar 2024 - Page 1


2 తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP | పెన్ పవర్ | 16 శనివారం, మార్చి 2024

పిసిబికి పట్టుబడిన..! కెమికల్ వ్యర్థాల ట్యాంకర్..!


ఆ ట్యాంకర్ దుండిగల్ తాండాకు చెందినదే..!

epaperpenpower.in
16 Mar 2024 - Page 2


పెన్ పవర్
తెలంగాణ రౌండప్
మంగళవారం 12 మార్చి 2024 పేజీలు 8

'విష' వలయంలో.. దుండిగల్ తాండా వాసులు

గత మార్చి 12 అండ్ 16వ తేదీనాటి "పెన్ పవర్" వార్తా కథనాలు..



# బెంగుళూరులో.. బోనాల పండుగ..

## కర్ణాటక తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల సందడి..

- 2015 సం. నుండి బెంగళూరులో తెలంగాణ సంస్కృతి ప్రారంభించిన "కెటిసిఏ"..
- బతుకమ్మ పండుగ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకురాలు రేవతి తెలిపారు..
- బెంగళూరు నగరంలోని బానసవాడిలో ఓం శక్తి దేవాలయంలో వైభవంగా బోనాల జాతర..


బెంగుళూరులో తెలంగాణ వాసుల బోనాల వేడుకలు..



**బెంగుళూరు, పెన్ పవర్,జూలై 29:** కర్ణాటక తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 28-జూలై-2024న (ఆదివారం) బెంగళూరు నగరంలోని బానసవాడి ఓం శక్తి దేవాలయంలో అంగరంగ వైభవంగా బోనాల జాతర వేడుకలు నిర్వహించారు.. కర్నాటక బెంగుళూరులో నివశించే తెలంగాణ ప్రజలు..! సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా బోనాల సంబరాలు జరుపుకున్నారు.. ప్రజలంతా కొత్త మట్టి కుండలో నైవేద్యం వండి, కుండను వేప ఆకులు, పసుపు, కుంకుమలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. తమ స్వంత ఊర్లకు పోలేకపోయామనే బాధ లేదని, బోనాల జాతరలో పాల్గొన్న సభ్యులు అన్నారు.. తెలంగాణా వాసులతో పాటు తెలంగాణేతరులు కూడా బెంగుళూరు అన్నపూర్ణ అమ్మవారికి బోనం ఎత్తుకుని రావడం చాలా సంతోషం కలిగించిందని తెలిపారు.. తెలంగాణ సంస్కృతిని బెంగళూరు వాసులకు పరిచయం చేయడం చాలా ఆనందంగా ఉందని సంస్థ ప్రతినిధులు మల్లావర్జుల రేవతి, నూగూరి వేణు, మంతపురి వసంత్ నరేష్ అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దసరా నవరాత్రుల్లో భాగంగా బతుకమ్మ పండుగకు కూడా అక్టోబర్ 5వ తేదీన ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయని తెలిపారు.. తెలంగాణా ప్రభుత్వం నుండి సహాయం ఉంటే మరింత వైభవంగా జరపాలని ఎదురు చూస్తున్నామని కూడా వారు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తే బోనాల పండుగను మరింత ఘనంగా వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు.





# తెలంగాణ సాధించినట్లు కేసీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారు... ఆ రికార్డ్స్ తీయండి: రేవంత్ రెడ్డి

### పార్లమెంట్‌లో కేసీఆర్ కనీసం నోరు తెరవలేదని విమర్శ

### తాను అసెంబ్లీలో, కేసీఆర్ పార్లమెంట్‌లో మాట్లాడిన రికార్డ్స్ తీయాలన్న సీఎం

### ఆత్మబలిదానాల శవాల మీద అధికారంలోకి వచ్చారని మండిపాటు

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ సాధించానని కేసీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారని... కానీ ఆయన కనీసం పార్లమెంట్‌లో నోరు కూడా తెరవలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సోమవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్‌లో కేసీఆర్ కనీసం నోరు తెరవకపోయినప్పటికీ తానే తెలంగాణ తెచ్చానని చెప్పడం విడ్డూరమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభలో తాను తెలంగాణ గురించి ఎంత మాట్లాడానో... అదే సమయంలో పార్లమెంట్‌లో కేసీఆర్ ఎంత మాట్లాడారో రికార్డ్స్ తీయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణపై కేసీఆర్ కనీసం నోరు తెరిచారా? అని ప్రశ్నించారు. ఎవరో త్యాగం చేస్తే... ఆ త్యాగాల పునాదుల మీద... ఆత్మబలిదానాలు చేసుకున్న శవాల మీద అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ వారు ఈరోజు తమను తప్పుపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ నగరానికి పెట్టుబడులు తీసుకురావాలని, ఈ పెట్టుబడుల ద్వారా నాటి ఉమ్మడి రాష్ట్రానికి ఆదాయం పెరగాలని 24 గంటల విద్యుత్ ఇవ్వాలని చంద్రబాబు హయాంలో నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఆ తర్వాత వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక హైదరాబాద్ నగరానికి, ఐటీ కంపెనీలకు ఒక్క క్షణం కోత లేకుండా విద్యుత్ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ నేతల ఆక్రోశం, ఆవేదన చూస్తుంటే వారు ఆల్రెడీ చర్లపల్లి జైల్లో ఉన్నట్లుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.



# అరటి సాగు... తీసుకోవలసిన జాగ్రత్తలు ఇవే..

హైదరాబాద్ పెన్ పవర్:అరటి ఉత్పత్తిలో భారతదేశం అగ్రస్థానంలో ఉంది. భారతదేశంలో తమిళనాడు మరియు మహారాష్ట ఉత్పాదకతలో ముందుస్థానంలో ఉన్నాయి. ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాలలో సుమారు 75 వేల హెక్టార్ల విస్తీర్ణంలో సాగుచేయబడుతూ, మామిడి, నిమ్మ జాతుల తరువాత మూడవ స్థానాన్ని ఆక్రమించింది. తెలంగాణలో దాదాపు అన్ని జిల్లాలలోనూ అరటి సాగులో ఉన్నప్పటికీ ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ,వరంగల్ జిల్లాల్లో అధికంగా సాగుచేయబడుతుంది.

అరటి ఉష్ణ మండల పంట. దీని సాగుకు కావలసిన ఉష్ణోగ్రత 25 నుంచి 30 డిగ్రీలు . అవసరమవుతుంది. దీని సాగుకు సారవంతమైన అధిక సేంద్రీయ పదార్థాలు మరియు మురుగు నీటి వసతి కలిగి ఉదజని సూచిక 6 నుండి 7 వరకు గల నేలలు అనుకూలంగా ఉంటాయి. అరటి సాగుకు అనువైన రకాలు 70 దాకా ఉన్నాయి. వీటిలో 10నుంచి 12 రకాలను తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా సాగుచేస్తారు. ఎంతో ప్రాధాన్యత ఉన్న అరటి పంటను చీడ పీడలు ఆశించి పంటను నష్టపరుస్తాయి. అందులో ముఖ్యంగా పంటను బాగా నష్టపరిచే పురుగులలో నులి పురుగులు ప్రధానమైనవి. అరటి పంటను నాలుగు రకాల నులి పురుగులు (రూట్ నాట్ నెమటోడు, బర్రోయింగ్ నెమటోడు, రూట్ లిజన్ నెమటోడు, స్పైరల్ నెమటోడు) ఆశించి పంటను నష్టపరుస్థాయి. అరటి రకాల్కైన గ్రాండ్ న్కైన్, రాస్తాలి, వామనకేళి, నెంద్రాన్, పూవన్, పెద్దపచ్చ అరటిలలో నులి పురుగులు ఉధృతి అధికంగా ఉంటుంది. ఇవి ప్రధానంగా వేర్ల ద్వారా దుంపలలోకి చేరి దుంప కణజాలాన్ని ఆశించి కూలిపోయేటట్లు చేస్తుంది.

**రూట్ నాట్ నెమటోడు :** అరటి పండించే తేలికపాటి నేల్లలో మరియు అధిక నీటి యద్దడి గల ప్రాంతాలలో దీని ఉధృతి అధికంగా ఉంటుంది. నెమటోడు మొక్కలను ఆశించడం వల్లన అనేక విధాలుగా నష్టం కనపడుతుంది.



**లక్షణాలు :** ఎదుగుదల మందగిస్తుంది. మొదట ఆకులు పసుపు రంగులోకి మారి వాడిపోవడం ఆకుల ఆకృతి మారిపోవడం జరుగుతుంది.

**నష్టపరచే విధానం :** ఆడ పురుగులు సుమారు 200 నుండి 300 వరకు గుడ్లు పెడతాయి. నులి పురుగులు వేర్లలోకి ప్రవేశించి రసం పీల్చి, వేర్లపై చారలు ఏర్పరుస్తాయి. మరికొన్ని రకాల నులి పురుగులు ఆశించడం వలన వేర్లపై కాయలవంటి బుడిపెలను ఏర్పరుస్తాయి. నులి పురుగులు ఆశించడం వలన వేర్లు ... దుంప బలహీనపడి మొక్క ... నీటిని పోషకాలను సరిగా తీసుకోలేదు. అందువలన మొక్కలు వదలిపోయినట్లు కన్పిస్తాయి.

**బర్రోయింగ్ నెమటోడు :** వేర్ల లోపల చారలు ఏర్పడి నిర్వీర్యం చేస్తుంది. వేరు అంతర్గత కణజాలాల క్షీణతకు కారణమవుతాయి. నులి పురుగులు ఆశించిన మొక్కలను భూమి నుండి సులభంగా బయటకు తీసివేయవచ్చు. ఈ నులిపరుగు దాడిచేయడం వలన చిన్నపాటి గాలి వానకు కూడా మొక్క క్రిందకు పడిపోతుంది. తరువాత ఇది బాక్టీరియా, ఫంగస్? , వైరస్ తెగుళ్ళ వ్యాప్తికి దోహదపడుతాయి.

**రూట్ లిజన్ నెమటోడు :** దీని ఉధృతి అక్టోబర్–డిసెంబర్ మాసాలల్లో అధికంగాఉన్నా.. మార్చి నుండి ఆగష్టు వరకు వ్యాప్తిస్తుంది. ప్రారంభ దశలో మొక్క వేర్లపై దీర్ఘవృతాకార వలయాలను ఏర్పరుసాయి. ఈ వలయాలు పసుపు... గోధుమ ... నలుపు రంగులో ఉండి తర్వాత మొక్క చిన్నగా ఉంటూ పసుపు రగులోకి మారి చనిపోవడం జరుగుతుంది.

**స్పైరల్ నెమటోడు :** ఈ నులి పురుగులు ఆశించునటువంటి మొక్కలు కాండం క్షీణించి మొక్కలలో ఎలాంటి పెరుగుదల కనిపించదు. అన్ని రకాల నేలల్లో (తేలికపాటి మరియు బరువైన నేలల్లో) నివశిస్తుంటాయి. మొక్క వేర్ల లోపాల చూసినప్పుడు గోధుమ రంగు వలయాలు కనిపిస్తాయి. స్పైరల్ నెమటోడు ఆశించడం వలన 33శాతం దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుంది.

**యాజమాన్య పద్ధతులు**

నులి పురుగులు సోకనటువంటి తోటల నుండి పిలకలు సేకరించాలి.

పిలకల దుంపపై చర్మం పలుచగా చెక్కి తరువాత క్లోరిపైరిఫాస్ 25 శాతం ఇ సి ఏ 2 మి.లీ లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 5 గ్రా. కలిపిన ద్రావణంలో ముంచి నీటిలో ఆరనిచ్చి తరువాత నాటుకోవాలి.

లోతుగా దుక్కిచేసి బాగా ఎండగాచిన నెలలో అరటిని పాతుకోవాలి.

పంట మార్పిడి చేయాలి. నేలలో వేర్లపై చారలు కలుగుచేసే నులి పురుగులవ్యాప్తిని తగ్గించేందుకు జనుము పంట పెంచి పూ మొగ్గ దశలో నేలలో కలియ దున్ని ఆ తరువాత అరటిని నాటుకోవాలి.

నులి పురుగులు సోకిన అరటి తోటల్లో మొక్కకు 25 గ్రాముల నుంచి 40 గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలను మొక్క మొదలు వద్ద 10 సెం . మీ. లోతులో వేసి మట్టితో కప్పి తేలికగా నీరు పెట్టాలి.

పొగాకు, బెండ, టమాటా మొదలగు పంటలతో పంట మార్పిడి చేయరాదు.ఈ నేలలో బంతి పంటను పండించిన తరువాత అరటిని నాటుకోవడం ద్వారా రూట్ నాట్ నెమటోడు తగ్గించవచ్చు.

పిలకలను నాటేటప్పుడు, నాటే గుంతలో అర కిలో వేప పిండి లేదా 5 కిలోల పశువుల ఎరువు వేస్తే నులిపురుగులు వృద్ధి కాకుండా అదుపులో ఉంటాయి.

డ్రిప్ నీటిపారుదల సౌకర్యమువున్న తోటలకు ద్రవరూపంలో ఉన్న సుడోమొనాస్ ఫ్లోరోసెన్స్ జీవ సంబంధ మందును ఎకరానికి 1.6 లీటర్లను నీటిలో కలిపి తోట నాటిన తర్వాత రెండవ, నాల్గవ, ఆరవ మాసాలకు డ్రిప్ నీటి ద్వారా అన్ని మొక్కలకు అందించడం వలన చాలా వరకు నులి పురుగులు తగ్గించవచ్చు.

అరటిలో వరి పంట మార్పిడి చేస్తే నులిపురుగులేకాక వాడు తెగుళ్ళు రాదు.

ఫ్లూయోరం 34.48శాతం ఇ సి ఏ 500 మీ.లీ / ఎకరానికి డ్రిప్ ద్వారా పంపించడం వల్ల నులి పురుగులను అరికట్టవచ్చు.

ఇలాడ సమగ్ర చర్యలను పాటించడం వలన నులి పురుగుల బెడద నుండి అరటి పంటను కాపాడుకొని అధిక దిగుబడిని సాధించండి.

# పూర్తి శాకాహారులుగా 8 వారాలున్నా జీవసంబంధ వయసు తగ్గుముఖం!

**తాజా అధ్యయనంలో వెల్లడి**

**శాకాహారంతో గుండెపోటు, కాలేయం, మెటబాలిక్ వయసుల్లో తగ్గుదల**

**మాంసాహారులతో పోలిస్తే సగటున రెండు కిలోల క్యాలరీ కంటెంట్ తగ్గుదల**

హైదరాబాద్ పెన్ పవర్:మాంసాహారంతో పోలిస్తే శాకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం పది కాలాల పాటు పదిలంగా ఉంటుందన్నది జగమెరిగిన సత్యం. అయితే, పూర్తిగా కాకున్నా స్వల్పకాలంపాటు వేగాన్ ( జంతు ఉత్పత్తులైన పాలు సహా తీసుకోని శాకాహారి)గా ఉన్నా బోల్డన్ని ప్రయోజనాలు ఉంటాయని తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. ఈ పరిశోధన ఫలితాలు బీఎంసీ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైంది. బయోలాజికల్ ఏజ్‌ను తెలుసుకోవడం ద్వారా మధుమేహం, చిత్త వైకల్యం (డిమెన్షియా)ను అర్థం చేసుకోవచ్చు.



వయసు తగ్గింపు అనేది డీఎన్ఏ మిథిలేషన్ స్థాయులపై ఆధారపడి ఉంటుంది. ఇది డీఎన్ఏకు సంబంధించిన రసాయన మోడిఫికేషన్. దీనిని ఎపిజెనెటిక్ మోడిఫికేషన్ అని పిలుస్తారు. ఇది జన్యు వ్యక్తీకరణను మారుస్తుంది కానీ డీఎన్ఏను కాదు.

21 మంది కవలలపై నిర్వహించిన ఈ అధ్యయనంలో వేగాన్ డైట్ వల్ల కలిగే మాలిక్యులర్ (పరమాణు) ప్రభావాలను పరిశోధించారు. అధ్యయనంలో పాల్గొన్న జంటల్లో సగం మందిని 8 వారాలపాటు అన్ని రకాల ఆహార పదార్థాలు (శాకాహారం, మాంసాహారం) తినమన్నారు. అందులో భాగంగా వారికి 170 నుంచి 225 గ్రాముల మాంసం, గుడ్డు, డెయిరీ ఉత్పత్తులు అందించారు. మిగిలిన సగం మందికి శాకాహారం అందించారు. శాకాహారం తీసుకున్న వారిలో జీవసంబంధ వయసు (బయోలాజికల్ ఏజ్) తగ్గినట్టు గుర్తించారు. అదే సమయంలో అన్ని రకాల ఆహార పదార్థాలు (ఒమినివోరస్) తీసుకున్న వారిలో బయోలాజికల్ ఏజ్ తగ్గిన ఛాయలు కనిపించలేదు. పూర్తి శాకాహారం తీసుకున్న వారిలో వృద్ధాప్య ఛాయలు తగ్గడంతోపాటు గుండె, హార్మోన్, కాలయం, ఇన్‌ఫ్లమేటరీ, మెటబాలిక్ వ్యవస్థల వయసులలోనూ తగ్గుదల కనిపిస్తుందని అధ్యయనంలో తేలింది. అన్ని రకాల ఆహార పదార్థాలు తీసుకునే వారితో పోలిస్తే సగటున వీరు రెండు కిలోల క్యాలరీ కంటెంట్ కోల్పోయినట్టు పరిశోధకులు తెలిపారు.

## కమర్షియల్ ట్యాక్స్ కుంభకోణంలో కీలక పరిణామం

- రూ.1400 కోట్ల స్కాంపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయం
- ఇప్పటికే ఐదుగురిపై కేసు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు
- మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ వ్యవహారంపై విచారణ

హైదరాబాద్ పెన్ పవర్:కమర్షియల్ ట్యాక్స్ కుంభకోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. రూ.1400 కోట్ల ఈ స్కాంపై అసెంబ్లీలో చర్చించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ స్కాంకు సంబంధించి సీసీఎస్ పోలీసులు ఇప్పటికే ఐదుగురిపై కేసు నమోదు చేశారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ వ్యవహారంపై విచారణ సాగుతోంది. సీసీఎస్ పోలీసులు ఆధారాలు సేకరించారు. నిందితులు 75 మంది లేదా కంపెనీల పన్ను చెల్లింపుదారుల వివరాలను ఉద్దేశపూర్వకంగా ఆన్‌లైన్‌లో కనిపించకుండా చేశారు. వీరు పన్ను ఎగవేయడానికి నిందితులు సహకరించినట్లుగా సీసీఎస్ పోలీసులు గుర్తించారు. ఈ కుంభకోణానికి సంబంధించి సీసీఎస్ పోలీసులు మరికొంతమందికి నోటీసులు ఇవ్వనున్నారు.

తెలంగాణలో మరో రెండు రోజుల పాటు తేలికపాటి వర్షాలు

## రేపు, ఎల్లుండి పలు ప్రాంతాల్లో వర్షాలు పడవచ్చునన్న వాతావరణ కేంద్రం

మూడు రోజుల పాటు జిల్లాల్లో బలమైన గాలులు వీచే అవకాశముందని వెల్లడి

గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు ఉంటాయన్న వాతావరణ కేంద్రం



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో మరో రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు పడవచ్చునని తెలిపింది. ఈరోజు నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పలుచోట్ల బలమైన గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది. 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు ఉండవచ్చునని తెలిపింది.

# అసెంబ్లీలో కోమటిరెడ్డి, జగదీశ్ రెడ్డి మధ్య మాటల యుద్ధం

### మంత్రి కోమటిరెడ్డి తనపై తీవ్ర ఆరోపణలు చేశారన్న జగదీశ్ రెడ్డి

### నిరూపించకపోతే ముక్కు నేలకు రాసి రాజీనామా చేయాలని సవాల్

### జగదీశ్ రెడ్డి సవాల్‌ను స్వీకరించిన కోమటిరెడ్డి

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మధ్య సోమవారం మాటల యుద్ధం నడిచింది. జగదీశ్ రెడ్డిపై మంత్రి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై జగదీశ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. లిక్కర్ కేసులో ఉన్నానని, ఇంకేదో చేశానని కోమటిరెడ్డి తనపై తీవ్ర విమర్శలు చేశారని... వాటిని నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమన్నారు. కోమటిరెడ్డి మాట్లాడిన ప్రతీ అక్షరం రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్‌ను కోరారు.

కోమటిరెడ్డి చేసిన ఆరోపణల్లో ఏ ఒక్కటి నిరూపించినా సభలో ముక్కు నేలకు రాసి... రాజీనామా చేసి వెళ్లిపోతానన్నారు. తాను రాజీనామా చేశాక తిరిగి ఇక రాజకీయాల్లోకి రానని స్పష్టం చేశారు. తనపై చేసిన ఆరోపణలను నిరూపించకపోతే కోమటిరెడ్డి, ముఖ్యమంత్రి ముక్కు నేలకు రాయాలని సవాల్ చేశారు. వారు రాజీనామా కూడా చేయాలన్నారు.





**సవాల్‌ను స్వీకరించిన కోమటిరెడ్డి**

జగదీశ్ రెడ్డి సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. జగదీశ్ రెడ్డి గతంలో హత్య కేసులో నిందితుడు అని ఆరోపించారు. దొంగతనం కేసులోనూ నిందితుడే అన్నారు. మదన్ మోహన్ రెడ్డి హత్య కేసులో ఏ2గా ఉన్నారని ఆరోపించారు. జగదీశ్ రెడ్డిని ఏడాది పాటు జిల్లా నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి మీద హరీశ్ రావు ఆరోపణలు... కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆగ్రహం

### బీఆర్ఎస్ పుట్టిందే అబద్దాల మీద అని ఆరోపణ

### హరీశ్ రావు అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ అని విమర్శ

### జైపాల్ రెడ్డి గురించి మాట్లాడే అర్హతలేని వ్యక్తి హరీశ్ రావు అని మండిపాటు

హైదరాబాద్ పెన్ పవర్:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద హరీశ్ రావు అనేక ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే విజయరమణారావు మండిపడ్డారు. ముఖ్యమంత్రి సభను డైవర్ట్ చేస్తున్నారనడం సరికాదన్నారు. బీఆర్ఎస్ పుట్టిందే అబద్దాల మీద అని ఆరోపించారు. అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డలలో బుంగలు ఏర్పడి పగుళ్లు వస్తే సందర్శనకు ఎవరినీ అనుమతించలేదన్నారు. హరీశ్ రావు అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ అని విమర్శించారు. జైపాల్ రెడ్డి గురించి మాట్లాడే అర్హతలేని వ్యక్తి హరీశ్ రావు అని విమర్శించారు. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు పొందిన వ్యక్తి జైపాల్ రెడ్డి అని గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో అఘాయిత్యాలు పెరుగుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.





కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి భూపాలపల్లిలో కనీసం ఒక్క ఎకరానికి నీరు ఇవ్వలేదని మరో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు విమర్శించారు. విద్యుత్ రంగంలో క్లర్క్‌గా పని చేసిన వ్యక్తిని సీఎండీగా చేసి ఛత్తీస్‌గఢ్‌తో కరెంట్ కొనుగోలు ఒప్పందాలు చేసుకొని అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు.

పదేళ్ల పాటు పోలీస్ వ్యవస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం దెబ్బతీసిందని ఎమ్మెల్యే నాగరాజు మండిపడ్డారు. అనవసరంగా పోలీస్ శాఖ మీద దుమ్మెత్తి పోస్తున్నారని విమర్శించారు. జగదీశ్ రెడ్డి యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ పూర్తి చేయలేదని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ విమర్శించారు. ఈ ప్రాజెక్టుల అంచనాలను వేలకోట్లు పెంచారన్నారు.

# బిగుస్తోన్న ఉచ్చు.. కమర్షియల్ టాక్స్ స్కామ్ లో కీలక పరిణామాలు




హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న కుంభకోణాలు, స్కామ్‌లను, బయటకు లాగుతోంది. ఇప్పటికే గొర్రెల పంపకం వంటి పథకాల్లో భారీ ఎత్తున అవినీతిని బయటపెట్టిన సంగతి మనకు తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా తెలంగాణలో మరో భారీ స్కామ్ వెలుగులోకి వచ్చింది. 1000 కోట్ల రూపాయల భారీ కుంభకోణంలో మాజీ సీఎస్ సోమేష్ కుమార్ మీద పోలీసులపై కేసు నమోదు చేశారు. వాణిజ్య పన్నుల శాఖలో జరిగిన ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ చెల్లింపుల్లో దాదాపుగా రూ.వెయ్యి కోట్ల మేరకు అక్రమాలు జరిగినట్లు తాజాగా పోలీసులు గుర్తించారు.

ఈ వ్యవహారంలో వాణిజ్య పన్నులశాఖ అదనపు కమిషనర్‌తో పాటు మరో నలుగురిని నిందితులుగా పేర్కొన్నారు. వీరిలో ఐదో నిందితుడిగా సోమేష్ కుమార్ పేరును చేర్చడం తాజాగా రాష్ట్రంలో సంచలనంగా మారింది. తాజాగా కమర్షియల్ టాక్స్ స్కామ్ లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ కేసులో మరి కొంత మందికి సీసీఎస్ పోలీసులు నోటీసులు ఇవ్వనున్నారు. అసెంబ్లీ లో దీనిపై చర్చ తర్వాత అరెస్ట్ లు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీలో స్టేట్మెంట్ ఇచ్చిన తరువాత ఈ కేసు పై సీరియస్ యాక్షన్ ఉంటుందని అధికారుల్లో చర్చ జరుగుతోంది.

ఇందులో1,400 కోట్లు స్కామ్ జరిగినట్లు రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఐదు మందిపై కేసు నమోదు చేసిన %జజూ% పోలీసులుఅసెంబ్లీ చర్చ తర్వాత మరింత మందిపై కేసు నమోదు చేసే అవకాశం ఉంది. కాగా మాజీ సీఎస్ సోమేష్ కుమార్ వ్యవహారం పై ఇప్పటికే సీసీఎస్ పోలీసులు ఆధారాలు సేకరించారు. 75 మంది పన్నులు చెల్లింపుదారుల కార్యకలాపాలు, వివరాలు కొంతమంది ఉద్దేశపూర్వకంగా ఆన్ లైన్ లో కనిపించకుండా చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వీరంతా పన్ను ఎగవేతకు నిందితులు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. కమర్షియల్ టాక్స్, ఐఐటీ హైదరాబాద్ మధ్య జరిగే లావాదేవీలను సైతం వారు పక్కదారి పట్టించినట్లు గుర్తించారు. హైదరాబాద్ ఐఐటీ సాఫ్ట్ వేర్ లోని సమాచారాన్ని స్పెషల్ ఇనిషియేటివ్ వాట్సప్ గ్రూప్ కి చేరేలా ఆదేశాలు జారీ అయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా ఆ గ్రూప్ లో మాజీ సీఎస్ సోమేష్ కుమార్ కూడా ఉన్నట్లు గుర్తించారు పోలీసులు. తెలంగాణా బేవరేజస్ కార్పొరేషన్ పన్ను ఎగవేత ద్వారా కమర్షియల్ టాక్స్ కు వేయి కోట్లు నష్టం జరినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మరో 11 ప్రయివేటు సంస్థలు కూడా రూ.400 కోట్లు వరకు పన్నులు ఎగవేసినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

### ఢిల్లీ కోచింగ్ సెంటర్ ప్రమాదంపై నెల రోజుల ముందే విద్యార్థి హెచ్చరిక..

# స్పందించి ఉంటే ఆ ముగ్గురూ బతికేవారేమో..

**కోచింగ్ సెంటర్ నిబంధనలకు విరుద్ధంగా బేస్‌మెంట్‌లో తరగతులు నిర్వహిస్తోందని ఐఏఎస్ ఆశావహుడి ఫిర్యాదు**

**విద్యార్థుల ప్రాణాలతో కోచింగ్ సెంటర్ చెలగాటమాడుతోందని ఆవేదన**

**చర్యలు తీసుకోవాలంటూ వారంలో రెండుసార్లు ఫిర్యాదు**

**అతడి ఫిర్యాదు ఇంకా ప్రాసెస్‌లోనే**



హైదరాబాద్ పెన్ పవర్:ఢిల్లీలోని రౌస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ వరద నీటిలో మునిగి ముగ్గురు విద్యార్థులు చనిపోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమా? వైరల్ అవుతున్న నెల రోజుల క్రితం నాటి వీడియో చూస్తే అదే నిజమని అనిపించకమానదు. అధికారుల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లేకుండానే రౌస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లో లైబ్రరీ నిర్వహిస్తూ విద్యార్థులు, స్టాఫ్ ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టేసిందంటూ కిశోర్ సింగ్ కుష్వాహ అనే ఐఏఎస్ ఆశావహుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌కు లేఖ రాశాడు.

నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లేకుండానే రౌస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లో తరగతులు నిర్వహిస్తోందని, ఇది పెను ప్రమాదానికి దారితీయవచ్చని కరోల్‌బాగ్ జోన్‌లోని భవన నిర్మాణ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కుమార్ మహేంద్రకు పంపిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న యూపీఎస్సీ కోచింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. కుష్వాహ ఒకసారి కాదు, రెండుసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు ఎవరూ స్పందించలేదు.జులై 15న ఫిర్యాదు చేస్తూ.. "సర్ ఇది చాలా ముఖ్యమైన, అత్యవసరమైన విషయం. దానిపై కఠిన చర్యలు తీసుకోండి" అని కోరితే, సరిగ్గా వారం రోజుల తర్వాత 22న "సర్ చర్యలు తీసుకోండి. ఇది విద్యార్థుల భద్రతకు సంబంధించిన విషయం" అని రాసుకొచ్చాడు. కుష్వాహ ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పరిశీలించినప్పుడు విషయం ఇంకా 'ప్రాసెస్'లోనే ఉందని చూపిస్తోంది. కుష్వాహ ఫిర్యాదుపై అటు కేంద్రం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కానీ, భవన నిర్మాణ విభాగం కానీ.. వీరిలో ఎవరు స్పందించినా ముగ్గురి విలువైన ప్రాణాలు మిగిలి ఉండేవి. వారి తల్లిదండ్రులకు కడుపు కోత తప్పేది.

# భర్త కోసం సరిహద్దులు దాటి వచ్చిన పాకిస్థాన్ యువతి




హైదరాబాద్ పెన్ పవర్:ఖండాంతర, దేశాంతర ప్రేమ కథలు కొత్తేమీ కాదు. దాయాది దేశాలు భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర స్థాయిలో రాజకీయ స్పర్ధలు ఉన్నప్పటికీ... ఇరు దేశాలకు చెందిన యువతీయువకుల మధ్య ప్రేమ వ్యవహారాలు ఎప్పటి నుంచో ఉన్నాయి. తాజాగా, పాకిస్థాన్ కు చెందిన ఓ యువతి భారత్ లో ఉన్న తన ప్రియుడి కోసం సరిహద్దులు దాటి వచ్చేసింది. ఆమె పేరు మెహ్విష్ (25). పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ కు చెందిన మెహ్విష్ కు గతంలోనే పెళ్లి జరగ్గా, 2018లో భర్త నుంచి విడిపోయింది. అప్పటికే ఆమెకు 12, 7 ఏళ్ల వయసున్న ఇద్దరు కొడుకులు ఉన్నారు.

భర్త నుంచి విడాకులు తీసుకున్న తర్వాత కువైట్ లో రవాణా రంగంలో పనిచేస్తున్న రెహ్మాన్ అనే యువకుడితో ఆమెకు సోషల్ మీడియాలో పరిచయం ఏర్పడింది. రెహ్మాన్ స్వస్థలం రాజస్థాన్ లోని బికనీర్. ఇద్దరూ తరచుగా చాటింగ్ చేసుకునేవారు. దాంతో ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది.

దాంతో పెళ్లి చేసుకోవాలని 2022లో నిర్ణయించుకున్నారు. మొదట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెళ్లి చేసుకున్నారు. మెహ్విష్ 2023లో మక్కా యాత్రకు రాగా... రెహ్మాన్ కూడా మక్కా వచ్చి ఆమెను శాస్త్ర ప్రకారం పెళ్లాడాడు. ఆ తర్వాత మెహ్విష్ పాకిస్థాన్ వెళ్లిపోయింది.

ఇటీవలే ఆమె ఇస్లామాబాద్ నుంచి లాహోర్ వెళ్లి... అక్కడ్నించి వాఘా సరిహద్దుల ద్వారా భారత్ లో ప్రవేశించింది. 45 రోజుల టూరిస్ట్ వీసాపై భారత్ వచ్చిన ఆమెకు రాజస్థాన్ లోని పిథిసార్ గ్రామంలో అత్తవారింట సాదర స్వాగతం లభించింది. సుదీర్ఘ విరామం తర్వాత భర్తను కలుసుకున్న మెహ్విష్ సంతోషం వ్యక్తం చేసింది.

# ఈయనొక వింత రాజు.. మైడస్ కింగ్ చరిత్ర ఇదే..



**హైదరాబాద్ పెన్ పవర్:**మంచి పాలనతో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్న రాజులు చరిత్రలో కొందరే ఉన్నారు. అయితే చాలా మంది మాత్రం మూర?పు నిర్ణయాలతో ప్రజల్ని ఆగం పట్టించారు. అలాంటి వాళ్లలో మైడస్ చక్రవర్తి ఒకడు. గ్రీకు పురాణాల్లో మైడస పాలనకి ఒక ప్రత్యేక స్థానం ఉంది. అందుకే అతని జీవితం ఈ జనరేషన్ పిల్లలకు ఒక నీతి కథగా మారింది. ప్రాచీన గ్రీకు దేశం పిబ్రియాలోని పెన్సినస్? నగరానికి రాజు గోర్డియస్. ఆయన భార్య సైబెలె... వీళ్లిద్దరి దత్తపుత్రుడు మైడస్. తండ్రి మరణం తర్వాత అతను సింహాసనాన్ని అధిష్టించాడు. అయితే తన తల్లి ఒక దేవతని అందుకే తనని కూడా దేవుడిగా భావించాలని... ప్రజలకు ఆజ్ఞ జారీ చేశాడు. మైడస్ ఏనాడూ ప్రజల బాగోగులు పట్టించుకునేవాడు కాదు. 'రోగ్ రూలర్'గా, మూర?పు నిర్ణయాలతో ప్రజల్ని దిక్కుతోచని వాళ్లను చేశాడు. మరోవైపు గ్రీకు పురాణ దేవతల్ని నిర్లక్ష్యం చేసేవాడు. అయితే తన జీవితంలో మైడస్ పూజించిన ఏకైక దేవుడు డియోనైసిస్.

**గోల్డెన్ టచ్**

డియోనైసిస్ టైంలో విలాస దేవుడిగా (వైన్ గాడ్) పూజలు అందుకునేవాడు. అందుకు తగ్గట్లే రోజూ మందు, విందు పార్టీలతో విలాసవంతంగా గడిపేవాడు మైడస్. దానికోసం విచ్చలవిడిగా ప్రజాధనాన్ని వృథా చేశాడు. ఒకరోజు మంత్రశక్తులు ఉన్న ఒక వ్యక్తి ప్యాలెస్? ను అనుకుని ఉన్న గార్డెన్లో విశ్రాంతి తీసుకుంటూ మైడస్ కి కనిపిస్తాడు. అతను డియోనైసిస్ అనుచరుడు "సటైర్'గా గుర్తించి ప్యాలెస్ లోకి తీసుకెళ్లి రాచమర్యాదలు చేశాడు. ఆ మర్యాదలు నచ్చి మైడస్ కి ఒక వరం ఇస్తానంటాడు సటైర్. దురాశతో "తాను ముట్టుకున్నదల్లా బంగారం కావాలి" అని కోరుకుంటాడు మైడస్, ప్యాలెస్, తినే తిండి, ఆఖరికి ప్రేమగా చూసుకునే కూతురు కూడా బంగారు బొమ్మగా మారిపోతుంది. తన తప్పును గుర్తించిన మైడస్ సటైరి వర్గాన్ని వెనక్కి తీసుకోమని కోరతాడు. పరిహారంగా ప్యాక్టోలస్ నదిలో చేతులు కడగమని చెప్తాడు సటైర్. చెప్పినట్లు చేస్తాడు మైడస్ ప్యాలెస్? తో పాటు కూతురు కూడా మామూలు స్థితికి వస్తుంది.

**మూడు థియరీలు**

మైడస్ గురించి చరిత్రలో మూడు కథలు ఉన్నాయి. పైన చెప్పుకున్నది ఒక కథ. మిగతా రెండు కథలు మాత్రం మైడస్ ను గొప్ప వీరుడిగా చూపిస్తాయి. సిమేరియన్ల దాడులతో గోర్డియమ్ రాజ్యం అంతం అయ్యాక చివరి రాజు మైడస్' సూసైడ్ చేసుకున్నాడనే కథ ప్రచారంలో ఉంది. పరాక్రముడిగా పేరొందిన మైడస్.. శత్రువులతో యుద్ధంలో పోరాడుతూ వీరమరణం పొందాడన్నది మరోకథ. మైడస్ కూతురి పేరు 'జోయె అసలు కూతురే లేదని కొడుకు 'అంచరన్' మాత్రమే ఉన్నాడని మరికొందరు చరిత్రకారులు వాదిస్తుంటారు. మైనస్ లైఫ్ మీద వందల సంఖ్యలో పెయింటింగ్లు అయితే 'పెన్సినస్ మైడస్ ' ని గీశారు ఆర్టిస్టులు.. గౌరవించేవాళ్లు కాదనే ఆధారాలు కొన్ని తవ్వకాల్లో బయటపడ్డాయి. రాజులు అతని విగ్రహాలు మైడస్ తర్వాతి ఏర్పాటు చేస్తే... జనాలు మాత్రం అతన్ని అవమానించేలా ఆ విగ్రహాలకు మార్పులు చేశారు. బహుశా అతని మీద ఉన్న ద్వేషం వాళ్లతో ఆ పని చేయించి ఉంటుందని పరిశోధకులు భావిస్తున్నారు.

మైడస్ జ్ఞాపకాలని!

గ్రీస్ దేశానికి ఉత్తరాన ఉన్న వర్గినా టౌన్లో 1957లో యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా పరిశోధకుడు రోడ్నె యంగ్ తన టీమ్ తో కలిసి తవ్వకాలు చేపట్టాడు. ఆ ప్రాంతంలో చక్రవర్తుల సమాధుల్ని గుర్తించి 'గ్రేట్ టుములస్'గా పేరు పెట్టాడు. 1977లో ఆండ్రోనికోస్ అనే రీసెర్చర్ ప్రాంతంలో మరో నాలుగు సమాధుల్ని గుర్తించాడు. వాటిల్లో నాలుగు శవపేటికలు ఎలాంటి డ్యామేజ్ లేకుండా ఉన్నాయి. వాటిలో ఒక సమాధిలో వైన్, విలాసవంతమైన వస్తువులు కొన్ని కనిపించాయి. రేడియోకార్బన్ డేటింగ్ ద్వారా ఆ సమాధిలోని క్రీస్తుపూర్వం ఏడవ శతాబ్దానికి చెందిందిగా గుర్తించారు. అందులోని ఆనవాళ్లను బట్టి అది మైడస్ సమాధి అని, పక్కన ఉన్న మరో సమాధి అతని తండ్రికి చెందిందని తేల్చారు. టర్కీ రాజధాని అంకారాలోని మ్యూజియంలో 'టుములస్ మైడస్ మౌండ్ ని ప్రదర్శనకు ఉంచారు. తనదురాశతో, మూర?పు ప్రవర్తనతో జనాల్లోనే కాదు.. చరిత్రలోనూ ఓ స్టుపిడ్ కింగ్ గా మిగిలిపోయాడు మైడస్ .

**మైడస్ కు గాడిద చెవులు ఎందుకొచ్చాయి.**

ప్రచారంలో గోల్డెన్ టచ్ గుణపాఠం నుంచి మైడస్ మారతాడని జనాలు ఆశించారు. కానీ, అతని బుద్ధి మారదు. మళ్లీ విలాసాలతో రాజ్యాన్ని మొదటికి తెస్తాడు. కొన్నివారాల తర్వాత మ్యూజిక్ గాడ్ 'అపోలో'ని అవమానిస్తాడు మైడస్ కింగ్?. దీంతో మైడస్? కు గాడిద చెవులు పెరగాలని శపిస్తాడు అపోలో. అప్పటి నుంచి మైడస్ చెవుల్ని మూసుకుని తిరుగుతుంటాడు. మైడస్ చెవుల సంగతి తెలిసిన ఒకేఒక్క వ్యక్తి అతని బార్బర్. అయితే ప్రాణభయంతో ఆ రహస్యం ఎవరికీ చెప్పడు. ఒకరోజు ఆ బార్బర్ ఊరి అవతలికి వెళ్లి ఒక గుంత తవ్వుతాడు. ఆ గుంతలో 'మైడస్? కి గాడిద చెవులు ఉన్నాయి' అని చెప్తాడు. తర్వాత ఆ గుంతలో ఒక గడ్డిమొక్క మొలుస్తుంది. గాలి వీచినప్పుడు 'మైడస్ రహస్యం' గాలితో పాటు ప్రయాణించి జనాలకి చేరుతుంది. తనకు జరిగిన అవమానం గురించి తెలియడంతో అవమానంతో రగిలిపోతాడు మైడస్. ఆ అవమాన భారంతోనే ఆత్మహత్య చేసుకున్నాడని చరిత్ర కారులు చెబుతున్నారు.

# ఢిల్లీలో వరదల వల్ల విద్యార్థుల మృతి... సీజేఐకి సివిల్స్ విద్యార్థి లేఖ

**ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతూ చదవడం తమ హక్కు అని లేఖ**

**నీటి ఎద్దడి, వరదల కారణంగా విద్యార్థుల భద్రతకు ముప్పు పొంచి ఉందని ఆందోళన**

**ముగ్గురు విద్యార్థుల మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**హైదరాబాద్ పెన్ పవర్:**వరదల కారణంగా ఢిల్లీలో ముగ్గురు సివిల్స్ విద్యార్థుల మృతి నేపథ్యంలో, వారి మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సివిల్స్ విద్యార్థి ఒకరు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశారు. సివిల్స్ విద్యార్థి అవినాశ్ దుబే ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లో ఉన్న లోపాలను లేఖలో వివరించారు. ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతూ విద్యను అభ్యసించడం తమ ప్రాథమిక హక్కు అన్నారు. నీటి ఎద్దడి, వరదల కారణంగా విద్యార్థుల భద్రతకు ముప్పు పొంచి ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు. విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం అవసరమన్నారు. అప్పుడే నిరభ్యంతరంగా చదువుపై దృష్టి సారించగలమని... దేశ అభివృద్ధిలో భాగస్వాములం కాగలమన్నారు. తమతో పాటు పరిసర ప్రాంతాల్లోని పేలవమైన మౌలిక సదుపాయాల గురించి వెల్లడించారు. ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వర్షాలు కురిసినప్పుడల్లా ఢిల్లీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాసుకొచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా బేస్‌మెంట్లను లైబ్రరీలుగా మార్చారన్నారు. అందుకే



ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్నారు. తామంతా నరకంలో జీవిస్తున్నట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల మరణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.